# Lesson Plan / Unit Plan

1. **ఉపాధ్యాయుని పేరు** : కె. సురేష్
2. **బోధిస్తున్న తరగతి** : పదవ తరగతి
3. **పాఠం పేరు** : 10.13 ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900-50 భాగం -I
4. **కావలసిన పీరియడ్ల సంఖ్య** : 12

## I. విషయావగాహన:

- ❖ విద్యార్థులు "ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం" తీవ్ర సంచలనాల యుగం అని తెలుసుకుంటారు.
- ❖ ఆర్థిక మాంద్యం అనగా ఏమిటి? తెలుసుకుంటారు.
- ❖ ఆర్థిక మాంద్యం ప్రభావం ఎలా ఉంటుందో ఊహించగలుగుతారు.
- ❖ ప్రపంచ యుద్ధాలకు గల కారణాలను అన్వేషిస్తారు.
- ❖ ప్రపంచ యుద్ధాలు రాకుండా భవిష్యత్తులో ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుపగలరు.
- ❖ ప్రపంచ యుద్ధంలోని మరణాలు, జరిగిన విధ్యంసం గురించి ఒక పరికల్పనను ఏర్పరచుకుంటారు.
- ❖ ప్రపంచ యుద్ధాలకు గల కారణాలను – పోలికలను, తేడాలను తెలుపగలరు.
- ❖ దురహంకార పూరిత జాతీయతా వాదం గురించి తెలుపగలరు.
- ❖ సామ్రాజ్య వాద రూపాలను, పద్ధతులను విద్యార్థులు గ్రహిస్తారు.
- ❖ ప్రంపచ యుద్ధ సమయంలో ఆయుధ పోటీ, రహస్య ఒప్పందాల గురించి తెలుసుకుంటారు.
- ❖ రెండవ ప్రపంచ యుద్ధానికి దోహదం చేసిన ప్రత్యేక అంశాలు, వర్సెయిల్స్ ఒప్పందం గురించి తెలుసుకుంటారు.
- ❖ నానా జాతి సమితి లక్ష్యాలను తెలుసుకుంటారు.
- ❖ సామ్యవాదం, రష్యా పటల భయాలు, ప్రతీకార పెత్తందారీ తనం : జర్మనీ సవాలు గురించి తెలుసుకుంటారు.
- ❖ ప్రపంచ యుద్ధాల పరిణామాలు, అసంఖ్యాక ప్రాణ నష్టం, ప్రజా స్వామ్య సూత్రాల పునరుద్ధాటన, అధికార సమతౌల్యంలో మార్పు, కొత్త అంతర్జాతీయ సంస్థలు మహిళలకు ఓటు హక్కు గురించి తెలుసుకుంటారు.

## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం:

- ○ మొదటి ప్రపంచ యుద్ధానికి జర్మనీ యొక్క దురహంద్కార పూరిత జాతీయ వాదం కారణం అని వ్యాఖ్యానిస్తారు.
- ○ భారతీయులుగా తమ దేశం పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ ఇతర దేశాలతో యుద్ధానికి దారి తీస్తుందా? వ్యాఖ్యానిస్తారు.

**III. సమాచార నైపుణ్యాలు:**

- ప్రపంచ యుద్ధాలలో మిత్ర రాజ్యాల, అక్షరాజ్యాల, కేంద్ర రాజ్యాల కూటములలో భాగస్వాములైన దేశాలతో కూడిన పట్టికను తయారు చేసి సమాచారాన్ని సేకరిస్తారు.
- నానాజాతి సమితిలో ఏర్పడిన అంతర్జాతీయ కార్మిక సంఘం (ILO) , ప్రపంచ ఆరోగ్య సంస్థ (WTO) వంటివి ఈనాటికీ పనిచేస్తున్నాయి. వాటి కార్యక్రమాల గురించి తెలుసుకుని వాటిల్లో ఒక దాని గురించి ఒక నివేదిక తయారుచేయండి.

**IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:**

- 1919 లో గెలిచిన దేశాలు జర్మనీ పట్ల అంత నిర్దాక్షిణ్యంగా వ్యవహరించి ఉండకపోతే రెండవ ప్రపంచ యుద్ధం వచ్చి ఉండేదా? అనే అంశంపై విద్యార్థులు ప్రతిస్పందిస్తారు.
- గత పది సంవత్సరాలలో జరిగిన కొన్ని యుద్ధాల గురించి తెలుసుకొని వాటికి పై నాలుగు కారణాలు ఎంత వరకు దోహదం చేశాయో తెలుపగలరు.
- దురహంకారపూరిత జాతీయతావాదం, సామ్రాజ్యవాదం, అధికార కేంద్రాలు, మిలటరీ వాదం ఇప్పుడు కూడా ఉన్నాయా? ఉదాహరణలతో తరగతి గదిలో చర్చించగలరు.
-

**V. పట నైపుణ్యాలు:**

- ✓ విద్యార్థులు ప్రపంచ పటంలో ఆస్ట్రేలియా, బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, అమెరికా, రష్యా, జర్మనీ, భారత దేశంలను గుర్తిస్తారు.

**VI. ప్రశంస సున్నితత్వం:**

- ప్రపంచ యుద్ధాలలో జాతీయ రాజ్యాలు, జాతీయతా భావం యుద్ధ కాంక్షను ఎలా ప్రభావితం చేసాయో తెలుపగలరు.
- ఇరవయ్యవ శతాబ్దపు ప్రథమ అర్ధభాగంలో యుద్ధాల యొక్క వివిధ ప్రభావాలు ఏవిధంగా ఉన్నాయో తెలుపగలరు.
- ఒక దేశం రెండవ దేశంతో దురహంకార పూరితంగా ప్రవర్తిస్తే, రెండవదేశం కూడా అదే విధంగా స్పందించాలా? సమస్య పరిష్కారానికి ఇతర మార్గాలు ఏమున్నాయి?
- పారిశ్రామికీకరణ ఆధునిక యుద్ధాలకు ఎలా దారితీసింది?

| పీ | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధనా సామగ్రి |
|---|---|---|---|
| 1 | ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం | చర్చ | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, పవర్ పాయింట్స్, మ్యాపులు, |
| 2 | ప్రపంచ యుద్ధాలు: కొన్ని ప్రతికూలమైన వాస్తవాలు | నాటక ప్రదర్శన- కృత్యములు | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, పవర్ పాయింట్స్, |
| 3 | యుద్ధ మరణాలు | విద్యార్థి కృత్యములు | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, వీడియో ప్రదర్శన |
| 4 | అధికార కేంద్రాలు | మైండ్ మ్యాపింగ్, వీడియో ప్రదర్శన | టైం లైన్ చార్టు, ప్రపంచ యుద్ధాల చిత్రాలు, పవర్ పాయింట్స్ |
| 5 | ప్రపంచయుద్ధాలకు కారణాలు, పోలికలు, తేడాలు | విద్యార్థి కృత్యములు | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, వీడియో ప్రదర్శన |
| 6 | దురహంకార పూరిత జాతీయవాదం, సామ్రాజ్యవాదం | గ్రూపు కృత్యములు – చర్చ | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, వీడియో ప్రదర్శన, టైం లైన్ చార్టు |
| 7 | ఆయుధ పోటీ, రహస్య ఒప్పందాలు, సైనిక వాదం | నాటకీకరణ, విద్యార్థి కృత్యములు | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, వీడియో ప్రదర్శన |
| 8 | రెండవ ప్రపంచ యుద్ధానికి దోహదం చేసిన ప్రత్యేక అంశాలు- వర్సయిల్స్ ఒప్పందం | నాటకీకరణ, విద్యార్థి కృత్యములు - విషయసేకరణ | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, వీడియో ప్రదర్శన |
| 9 | నానాజాతి సమితి, జర్మనీ సవాలు | నాటకీకరణ, విద్యార్థి కృత్యములు - విషయసేకరణ | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, వీడియో ప్రదర్శన, టైం లైన్ చార్టు |
| 10 | సామ్యవాదం, రష్యా పట్ల భయాలు | నాటకీకరణ, విద్యార్థి కృత్యములు - విషయసేకరణ | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, వీడియో ప్రదర్శన |
| 11 | ప్రపంచ యుద్ధాల పరిణామాలు | విద్యార్థి కృత్యములు – విషయసేకరణ నాటకీకరణ | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, వీడియో ప్రదర్శన, టైం లైన్ చార్టు |
| 12 | కీలక పదాలు, అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి | విద్యార్థి కృత్యములు - విషయసేకరణ | ప్రపంచ యుద్ధాల చిత్రాలు, వీడియో ప్రదర్శన |

## టీచర్ నోట్స్:

**ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:**

ఉపాధ్యాయుని సంతకం ప్రధానోపాధ్యాయుని సంతకం సందర్శకుల సంతకం

**ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:**

ఉపాధ్యాయుని సంతకం ప్రధానోపాధ్యాయుని సంతకం సందర్శకుల సంతకం

**ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:**

ఉపాధ్యాయుని సంతకం | ప్రధానోపాధ్యాయుని సంతకం | సందర్శకుల సంతకం